# గుంతల రోడ్డు

### తప్పని ప్రయాణికులకు ప్రమాదమే గతి
### పట్టించుకోని సంబంధిత అధికారులు

నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం
30 జూలై 2024
తెలంగాణ ప్రాంతీయం



**మెట్‌పల్లి, జూలై 29, నినాదం ప్రతినిధి :** పట్టణంలోని ఎన్‌హెచ్ 7రోడ్డు కొత్త బస్టాండ్ నుండి 5వ వార్డ్ అరపేట్ గ్రామం వరకు ఇరువైపులా గుంతలు ఎక్కువ కావడం వల్ల రోజురోజుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ వర్షాల కారణంగా ఇప్పటికీ కొందరు గుంతల్లో పడి గాయపడిన వరు ఎందరో ఉన్నారు. ఐదవ వార్డ్ శివాలయం దగ్గర రెండు చాలా పెద్ద గుంతలుగా ఏర్పడి గత రాత్రి ఇద్దరు వ్యక్తులు బైక్ పై పడి తృటిలో ప్రమాదం నుండి తప్పించుకున్నాడు. గుంతలను పట్టించుకునే నాధుడే లేడంటూ వాపోయారు. రోజురోజుకు వాహనదారులు అక్కడ పడి ఏదో ఒక గాయంతో ప్రాణాలతో భయపడుతున్నారు. ఇంత జరుగుతున్న ఇక్కడ ఉన్నటువంటి ఆర్‌అండ్‌బి అధికారులు పట్టించుకోవడం లేదు అంటూ వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

**వాహనదారుల ఆవేదన**

ఈ అధికారులు ఎవరో ఒకరు ఈ గుంతల్లో పడి మరణించిన తర్వాతనే ఏదో ఒక కుటుంబం రోడ్డున పడితే ఇక్కడ ఉన్నటువంటి సంబంధిత అధికారులు మరమ్మత్తులు చేస్తారు. తప్ప గత సంవత్సరం నుండి సంబంధిత అధికారులు వీటిపై దృష్టి సాధించ లేరని కొందరు ప్రజలు వాహనాదారులు వాపోతున్నారు. వీటికి సంబంధించిన ఉన్నతాధికారులు ఇప్పటికైనా గుంతలను పూడ్చి ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.







# అప్పుడు.. ఇప్పుడు..
# కాంగ్రెస్‌లో వారిదే హవా

- నిఖార్సైన కాంగ్రెస్ కార్యకర్తని గుర్తించేదెవ్వరు !
- గత తొమ్మిదేళ్లు వారితో ఇబ్బంది పడ్డాం
- నేడు అధికార పార్టీలో ముందు వరుసలో మళ్లీ వారే
- ఎక్కడ అనుకూలంగా ఉంటే అక్కడ కండువా మార్చేస్తున్నారు
- కాంగ్రెస్ కార్యకర్తల మనోవేదన

**మునగాల,జులై 29 (నినాదం న్యూస్)**

పార్టీ ఏదైనా సరే వారిదే హవా నడుస్తుంది. మొదటినుంచి నిఖార్షైన కార్యకర్తలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్టపడ్డవారు ప్రస్తుతం వెనుక వరుసలో ఉన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో నువ్వా నేనా అన్నట్టు సాగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఎదురోడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నలమాద పద్మావతి రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు తీవ్రంగా కృషి చేశారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన... కేసులు మోపిన మొక్కవోని ధృవ సంకల్పంతో ధైర్యంగా ముందుకు సాగారు. ప్రస్తుతం ఊసరవెల్లుల కంటే వేగంగా రంగులు మారుస్తున్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే ఓటమి కోసం అహర్నిశలు,శాయ శక్తులు, చెమటోడ్చి పనిచేసిన కార్యకర్తలు,నాయకులు ఎంతో సులభంగా పార్టీ కండువాలను మార్చేస్తూ.... పెత్తనం కోసం పాకులాడుతున్న పరిస్థితి.

-మిగతా 2లో

## ఉచిత విద్యుత్‌కు
# అర్హులైన చీకట్లోనైనా..?

**భీమదేవరపల్లి జూలై 29 (నినాదం న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందిస్తూ, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల విద్యుత్‌ను ప్రజలకు అందిస్తుంది. కానీ గ్రామాల్లో గృహ విద్యుత్ బిల్లులు చెల్లించడం లేదని విద్యుత్ అధికారులు గృహ విద్యుత్ కనెక్షన్ తొలగించడంతో రాత్రంతా భయంతో చీకట్లో గడుపుతున్నారు. ఇట్లాంటి ఘటన భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం వంగర గ్రామానికి చెందిన వేముల సౌందర్య,ఆమె కుమారుడు రమేష్ కూలి పని చేసుకుంటూ జీవనోపాధి సాగిస్తున్నారు. రోజు లాగే సౌందర్య కూలి పనికి వెళ్ళింది. ఆమె ఇంటి వద్ద లేని సమయంలో విద్యుత్ అధికారులు విద్యుత్ బిల్లు కోసం ఇంటికి వచ్చారు. పక్క ఇంటిలో ఉంటున్న ఆమె కుమారుడు రమేష్ మాట్లాడుతూ మా అమ్మ పనికి వెళ్ళింది కరెంట్ బిల్2400 మాత్రమే ఉంది, రేపు చెల్లిస్తామని తెలిపామన్నారు. ఇంటిలో చిన్న పిల్లలు ఉన్నారు వర్షాకాలం కరెంట్ కనెక్షన్ తొలగిస్తే విషపురుగులతో ప్రమాదం ఉంటుందని



తెలిపిన వినకుండా లైన్మెన్ కనెక్షన్ల ను తొలగించారని ఆవేదన వ్యక్తం చేశాడు. ముందస్తుగా ఎలాంటి నోటీసు గానీ,సమాచారం ఇవ్వకుండా విద్యుత్ కనెక్షన్ తొలగించారని తెలిపాడు. విద్యుత్ కనెక్షన్ తొలగించడంతో పిల్లలతో సహా కుటుంబ సభ్యులు రాత్రంతా భయంతో చీకట్లో గడిపామని తెలిపారు.ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు విద్యుత్ లైన్మెన్,హెల్పర్లపై చర్యలు తీసుకొని ఇట్లాంటివి పునరావృత్తం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇరిగేషన్ చైర్మన్‌ను కలిసిన భీమ్ భరత్

**చేవెళ్ల జులై 29(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మువ్వ విజయ్ బాబు ని చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం



పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి చేశారు. చేవెళ్ల నియోజకవర్గానికి ఇరిగేషన్ కు సంబంధిం చి తదితరు అంశాలు, చేవెళ్ల ప్రాంత ఇరిగేషన్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భ ంగా నవాబ్ పేట మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి ,గోపాల్ పాల్గొన్నారు.



## ఐటీలో అభివృద్ధి జరగలేదనడం సరికాదు

**- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, జూలై 29 (నినాదం న్యూస్)** అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో భాగంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) అభివృద్ధిపై జరిగిన చర్చలో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పరిశ్రమలను, పెట్టుబడులను ప్రోత్సహించి 2014లో 58 వేల కోట్ల ఐటీ ఎగుమతులను 2023 సంవత్సరం వరకు రెండున్నర లక్షల కోట్లకు పెంచామన్నారు. ఆరోజు 3.25 లక్షల మంది ఉద్యోగులతో పరిశ్రమల ఏర్పాటు చేసి నూతన ఉపాధి అవకాశాలతో దాదాపు పది లక్షల మందికి ఉపాధి కల్పిం చామన్నారు. మొత్తం భారతదేశంలోని ఐటీ కంపెనీలలో తీసుకున్న ఉద్యోగాలలో 50 శాతం ఉద్యోగాలు తెలంగాణ నుంచే ఉండడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఇటీవల ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణలో ఎటువంటి ఐటి అభివృద్ధి జరగలేదని, ఎటువంటి ఉపాధి అవకాశాలు పెరగలేదనడం బాధాకరం అని



ఎమ్మెల్యే సభ దృష్టికి తెచ్చారు. ఉప ముఖ్యమంత్రి 40 ఏళ్ల కిందట మూతపడ్డ ఐడిపిఎల్ గురించి మాట్లాడు తున్నారు తప్పా, 500 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉండి 25 వేల నుంచి లక్ష ఉద్యోగాలు ఇచ్చే ఫాక్స్కాన్ కంపెనీ గురించి మాట్లాడకపోవడం దురదృష్టకరం అని ఎమ్మెల్యే సభ దృష్టికి తీసుకువచ్చారు.




# ఘనంగా బోనాలు ఉత్సవాలు

**అల్వాల్, జూలై 29 (నినాదం న్యూస్)**
అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం లోని అతి పురాతనమైన ఆలయం ఏడు గుళ్ళు మహంకాళి ఆలయంలో బోనాల పండుగ వేడుకలను ఆలయ నిర్వాహకులు శ్రావణ్ ముదిరాజు అంగరంగ నిర్వహించారు. రెండో రోజు బోనాలు ఎత్తుకొని అమ్మవారికి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం సాయంత్రం రంగం కార్యక్రమం నిర్వహిస్తున్నామని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని శ్రావణ్ కోరారు.

## సుఖ శాంతులతో పండుగలు జరుపుకోవాలి

**- మైనంపల్లి హనుమంతరావు**



**అల్వాల్, జూలై 29 (నినాదం న్యూస్)**
ప్రజలందరూ సుఖశాంతులతో పండుగలు జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. సోమవారం వెంకటాపురం డివిజన్లోని వెంకటాపురం, సుభాష్ నగర్ పరిసరాల ఆలయాలు సందర్శించారు. ఆలయ కమిటీ వారు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావుకు ఘనంగా సన్మానించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్న నన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం డివిజన్ కాంగ్రెస్ కన్వీనర్ కృష్ణ గౌడ్, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, శివ కుమార్, శేఖర్, రమేష్, సంజీవ్, రఘునాథ్ నరేష్ సాయి కుమార్ నంద భాస్కర్, వెంకట్ పాల్గొన్నారు.

## లోక్ సభ బిజెపి విప్‌గా ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**చేవెళ్ల జులై 29( నినాదం న్యూస్):**
చేవెళ్ల ఎం.పి. కొండా విశ్వేశ్వర్ రెడ్డికి లోక్ సభలో అరుదైన గౌరవం దక్కింది. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీకి లోక్ సభలో విప్‌గా బాధ్యత నిర్వహించే అవకాశం వచ్చింది. ఈ మేరకు భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయం నుండి లోక్ సభ స్పీకర్ కు పార్టీ తరుపున చీఫ్ విప్, విప్ లుగా నియమించిన వారి పేర్లను తెలియజేశారు.ఈ సందర్భంగా లిబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేశ్ కుమార్‌లి తెలంగాణ రాష్ట్రం నుండి లోక్ సభ సభ్యులు శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారికి కూడా ఆ అవకాశం రావడం హర్షణీయమని తెలిపారు.

## అప్పుడు, ఇప్పుడు

# కాంగ్రెస్‌లో వారిదే హవా..

**మునగాల,జులై 29 (నినాదం న్యూస్):**
2014 నుంచి ఈమధ్య జరిగిన అసెంబ్లీ ఎన్నికలు 2024 వరకు దాదాపు 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో మునగాల మండల పరిసర ప్రాంతంలోని నిఖార్సైన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు గత అధికార పార్టీ, నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని అవమానాలు.. కష్టాలు.. భరిస్తూ కన్నీళ్లతోపాటు ఆర్థికంగా నష్టపోయారు. 2024 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అదేవిధంగా కోదాడ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి గెలవడానికి అహర్నిశలు కష్టపడి పనిచేసిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత జరుగుతున్న పరిణామాలను చూస్తూ... తెల్ల మొహం వేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ, అభ్యర్థి ఓటమి కోసం నాడు పనిచేసిన ఆ నాయకులే, కార్యకర్తలే.... సిగ్గు,శరం, మానం అభిమానం లేకుండా పార్టీ జెండాలను మార్చి ఈ పార్టీలో పెత్తనం కోసం పాములు కదుపుతున్నారని కార్యకర్తలు అంటున్నారు. మునగాల మండల పరిధిలోని దాదాపు 70 శాతం మంది నాయకులతోపాటు, కొంతమంది కార్యకర్తలు పార్టీ జెండాలను మార్చి... తమ తమ గ్రామాలలో ఊసరవెల్లి రాజకీయాలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం మండల పరిధిలోని గ్రామాలలో ఈ జంపింగ్ జిలానిలపై ఆసక్తికరమైన చర్చ కాంగ్రెస్ కార్యకర్తల్లో కనిపిస్తుంది. తమ తమ గ్రామ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ వాట్సప్ గ్రూపులలో తమ తమ భావాలను వ్యక్తపరుస్తూ చేరికలపై వ్యతిరేకతను వ్యక్తపరుస్తున్నారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.... ఇప్పుడు పార్టీలోకి చేరుతున్న వారు ఆనాడు కాంగ్రెస్ పార్టీకి చేసిన నష్టాన్ని ఎలా మర్చిపోయారో ....అర్థం కావడం లేదని పలువురు కార్యకర్తలు వాపోతున్నారు. గ్రామాలలో, అదేవిధంగా మండల కేంద్రంలో ఇతర పార్టీ నుంచి వచ్చిన నాయకులకే ప్రాముఖ్యత ఇస్తున్నట్లు స్పష్టంగా అర్థమవుతుందని ఆ గ్రామ, మండల కాంగ్రెస్ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. అటువంటివారే పార్టీ ముందు వరుసలో నిలబడు తుండడంతో పార్టీ కోసం నిలబడ్డ కార్యకర్తలు తీవ్ర మనో వేదనకు గురవుతున్నారు. నాటి బిఆర్ఎస్ పార్టీలో హల్చల్ చేసిన నాయకులు, కార్యకర్తలే... నేటి అధికార కాంగ్రెస్ పార్టీలో హవా నడపడానికి సిద్ధం కావడంతో నిజమైన సామాన్య కార్యకర్త బిక్క మొఖంతో ముఖం చాటేసుకుంటున్నాడు. అంతకు ముందు ఆ పార్టీకి చేసిన నష్టం.... వారికి గుర్తే ఉండదు. 2024 అసెంబ్లీ ఎలక్షన్ల లో ఒక తంతు ప్రస్తుతం రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లకు మరొక తంతు. రాబోయే స్థానిక సంస్థలు సర్పంచ్, ఎంపీటీసీ,జెడ్పిటిసి మున్సిపాలిటీ, మార్కెట్ కమిటీ ఎన్నికలంటే వారికి పండగే.. ప్రస్తుతం గ్రామాలతో పాటు, మండల కేంద్రంలో పార్టీలో ఆధిపత్య పోరు ఇప్పటికే మొదలైంది. ఒకరిఎత్తులకు మరొకరు పైఎత్తులు వేస్తూ తమ ఆధిపత్యం కోసం తహతహలా డుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే వద్ద తమ పలుకుబడి నిరూపించుకోవడం కోసం తమకు అనుకూలమైన ఇతర పార్టీల కార్యకర్తలను చేరదీసి పార్టీ కండువాలను మార్చేస్తున్నారు. ప్రస్తుతం మునగాల మండల పరిధిలో ప్రతి గ్రామంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్త పార్టీ అధికారంలో రావడానికి, అదేవిధంగా తమ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్త మనోవేదనకు గురవుతున్నారు. ఈ పరిస్థితులను అన్ని గమనిస్తూ స్థానిక ఎమ్మెల్యే మంత్రివర్యులు కార్యకర్తలకి సర్ది చెప్తారో సమన్వయం చేస్తారో చివరికి ఎవరికి న్యాయం చేస్తారో ఆ పైవాడికే తెలుసంటున్నారు కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న అభిమానులు, కార్యకర్తలు, నాయకులు.

**పార్టీ గ్రామ శాఖలు, మండల అధ్యక్ష పదవులపై కన్ను**
మునగాల మండల పరిధిలోని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన గ్రామ కాంగ్రెస్ కమిటీ, దాంతోపాటు మండల కాంగ్రెస్ కమిటీలో చిచ్చు రాజేస్తూ వర్గాలను ఏర్పాటు చేస్తూ గందరగోల వాతావరణాన్ని నెలకొల్పుతూ వారి స్థానాన్ని పదులపరచుకోవడానికి, పెత్తనం కొనసాగించడానికి అవిశ్రాంత ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఇటువంటి ప్రయత్నాలను పలుమార్లు ఎమ్మెల్యే, గౌరవ మంత్రివర్యులకి విన్నవించినా ఎటువంటి ఫలితం ఉండటం లేదని క్రియాశీల కాంగ్రెస్ శ్రేణులు వాపోతున్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున నిలబడే అభ్యర్థులు నిజమైన కాంగ్రెస్ వాదులుగా ఉన్న వారికే అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు... మరి చూడాలి. పై నాయకులు ఈ విషయాలను గమనించి ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో.

## అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయండి

**- పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి**

**మునగాల,జులై 29 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులకు, నిరుద్యోగులకు న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో విద్యార్థులను, యువకులను అన్యానికి గురిచేసిందని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అన్నారు. సోమవారం మునగాల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా బడ్జెట్‌ను సవరించి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యా రంగానికి తక్కువ నిధులు కేటాయించ



డాన్ని నిరసిస్తూ పిడిఎస్‌యు, పివైఎల్ రాష్ట్ర కమిటీల ఆధ్వర్య ంలో జులై 30 అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. పి.డి.ఎస్.యు నాయకులు వినయ్, మహేష్, పవన్, నవీన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదగాలి

**- చించల్ పేట్‌లో రియల్ ఎస్టేట్ ఆఫీసును ప్రారంభించిన : బీమ్ భరత్**

**చేవెళ్ల జూలై 29 (నినాదం న్యూస్):**
ప్రతి ఒక్కరూ స్వయం శక్తితో ఎదిగి ఆర్థిక రంగంలో ముందుకు సాగాలని చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ ఆకాంక్షించారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం నవాబ్ పేట మండలం చించల్ పెట్ గ్రామానికి చెందిన మల్క వోలు సాయి నూతనంగా ఏర్పాటు చేసిన సాయి బద్రి రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామెన భీమ్ భరత్ పాల్గొన్న ప్రారంభించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన సాయి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వయం ఎదగాలని, అన్నారు. చదువుకున్న యువత ప్రరభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ కాలయాపన చేయకుండా స్వయం ఉపాధి నేర్చుకోవాలని, దానికోసం ప్రభుత్వం కూడా సహకరిస్తుందని, ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వ రుణం కూడా అందిస్తుందని తెలిపారు. వీరితో పాటు పాల్గొన్న నవాబ్ పేట మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు పాండు రంగా రెడ్డి మరియు దతాపూర్ అశోక్, చించల్పేట్ కాంగ్రెస్ నాయకులు ముబారక్పూర్ గోవింద్ రెడ్డి ముబారక్పూర్ వెంకటరెడ్డి నాంచారి రాజిరెడ్డి దాతపురం రవీందర్ రెడ్డి అత్తాపురం నర్సింలు పలుగుట్ట బీరయ్య పలుగుట్ట యాదయ్య పలుగుట్ట శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## బోనాల పండుగ ఉత్సవాల్లో ఎంపీ ఈటెల



**అల్వాల్, జూలై,29 (నినాదం న్యూస్)**
తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయ పండుగ బోనాల పండుగని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ అన్నారు. సోమవారం రైతు బజార్ పక్కనగల తోట ముత్యాలమ్మ ఆలయం దర్శించుకున్నాడు. ఆలయ కమిటీ ఎంపీ ఈటల రాజేంద్ర కు సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చింతల మాణిక్య రెడ్డి, మహిపాల్ రెడ్డి, అజయ్ రెడ్డి, వినయ్, రాజు గౌడ్, ఉదయ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నాగర్ గూడలో బోనాల సంబరాలు



**చేవెళ్ల / షాబాద్ జులై 29 (నినాదం న్యూస్):-**
షాబాద్ మండలం, నాగర్ గూడ గ్రామంలో సోమవారం బోనాల పండుగ అంగరంగ వైభవంగా సాగింది. ఆడపడుచులు సాంప్రదాయ దుస్తులను ధరించి అమ్మవారికి మొక్కులు చెల్లించి, కోరికలను కోరుకున్నారు. గ్రామదేవతల చల్లని కృప గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించేలా చూడాలని అమ్మవారిని కోరారు. గ్రామంలోని ఆడపడుచులు ప్రజలు యువకులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# పలు ప్రాంతాల్లో నీటి సరఫరా బంద్..!



**పటాన్‌చెరు జూలై 29(నినాదం న్యూస్)**
పటాన్‌చెరు వాల్వ్ జోన్‌లో మంజీర ఫేజ్-1 కింద తాగునీటి సరఫరా కోసం చేపట్టిన పైపులైన్ జంక్షన్ పనుల కారణంగా మంగళవారం ఉదయం 6 గంటల నుంచి బుధవారం ఉదయం 6 గంటల వరకు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. నిర్వహణ పనుల కారణంగా బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, పటాన్‌చెరు ఇండస్ట్రియల్ ఏరియా, పటాన్‌చెరు, ఆర్‌సీ పురం, అశోక్‌నగర్, జ్యోతినగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, మదీనగూడ, హఫీజ్‌పేట్, డోయెన్స్ కాలనీ, ఎస్‌బీఐ ట్రైనింగ్ సెంటర్లలో తాగునీటి సరఫరా నిలిచిపోనుంది. పైపు లైన్ రిపేర్ చేస్తున్న కారణంగా ప్రజలు సహకరించాలని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) శనివారం తెలిపింది. కొన్ని ప్రాంతాలకు పూర్తిగా, మరికొన్ని ప్రాంతాలకు పాక్షికంగా తాగునీటి సరఫరా నిలిచిపోతుందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రజలు ఆ సమయంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించింది. నెల క్రితం కృష్ణా తాగునీటి సరఫరా పథకంలో భాగంగా కొండాపూర్ పంప్ హౌస్‌లోని రెండో పంపు ఎన్ఆర్‌వి వాల్వ్‌కు అత్యవసర మరమ్మతులు చేశారు. దీంతో జూన్ 26,, జూన్ 27న హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మేకలమండి, భోలక్‌పూర్, చిలకలగూడ, తార్నాక, లాలాపేట్, బౌద్ధనగర్, మారేడ్‌పల్లి, కంట్రోల్ రూమ్, రైల్వే, ఎంఈఎస్, కంటోన్మెంట్, ప్రకాష్ నగర్, పాటిగడ్డ, హస్మత్‌పేట్, ఫిరోజ్‌గూడ, గౌతమ్ నగర్, వైశాలి నగర్, బీఎన్ రెడ్డి నగర్, వనస్థలిపురం, ఆటోనగర్, అల్కాపురి కాలనీ, మహేంద్ర హిల్స్, ఎలుగుట్ట, రామంతాపూర్, ఉప్పల్, నాచారం, హబ్సిగూడ, చిల్కానగర్, బీరప్ప గడ్డ, బుద్వేల్, శాస్త్రి పేట, బద్వేల్, శాస్త్రిపేటలో నీటి సరఫరాకు అంతరాయం కలిగింది. హైదరాబాద్ నగర్ శివారు ప్రజలు మొన్నటి వరకు నీటి కష్టాలు ఎదుర్కొన్నారు. అయితే వర్షకాలంలో వర్షాలు కురవడంతో నీటి కష్టాలు తప్పాయి.

# ఆది, సోమవారాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

**కాప్ర/జవహర్ న గర్ జులై 29(నినాదం న్యూస్)**
హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఆది, సోమవారాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. బోనాల సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పోలీసులు తెలిపారు. జులై 28,29న నిర్వహించే పాతబస్తీ సింహవాహిని మహంకాళీ బోనాల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉన్నాయి. 28, 29 తేదీల్లో ఫలక్ నుమా, చార్మినార్, మీర్ చౌక్, బహదూర్ పురా పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో, నయాపూల్ నుంచి అక్కన్న మాదన్న టెంపుల్ వరకు వాహనాల రాకపోకలపై పోలీసులు ఆంక్షలు విధించారు. బోనాల సందర్భంగా ఛత్రినాక ప్రాంతంలో, లాల్ దర్వాజా సింహవాహినీ శ్రీమహాకాళి అమ్మవారి ఆళయం దగ్గర నుంచి అక్కన్న మాదన్న టెంపుల్ వరకు ఏనుగుపై ఘటాల ఊరేగింపు నిర్వహించనున్నారు.

ఆషాఢ మాసంలో అన్నం, పాలు,



పెరుగుతో తయారు చేసిన బోనాన్ని మట్టి కుండలో లేదా రాగి కుండలో వండి గ్రామ దేవతలకు సమర్పిస్తారు. మహిళలు బోనాలను తలపై పెట్టుకొని మేళ తాలులు, డప్పు చప్పుళ్ల మధ్య ఆలయానికి తీసుకెళ్లి బోనం కుండలను నైవేద్యంగా సమర్పిస్తారు.

# ఆర్థిక సాయం అందజేత



**సిర్పూర్, జూలై 29(నినాదం న్యూస్)**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సిర్పూర్ నియోజకవర్గంలోని మండలం మొగడ్ దగడ్ గ్రామానికి చెందిన జనాబాయి కి చెందిన ఇల్లు కూలింది. జానాబాయి భర్త కొన్నేళ్ళ కిందట మృతి చెందాడు. నిస్సహాయ స్థితిలో ఉన్న జానాబాయి కి సోమవారం ఎమ్మెల్సీ దండే విట్టల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. జానాబాయిని అన్నివిధాలుగా ఆదుకుంటానని ఎమ్మెల్సీ భరోసా ఇచ్చినట్టు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు బసార్కర్ విశ్వనాథ్, దుబ్బుల నానయ్య, కలీం పాషా, ఋషి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం

**కాగజ్ నగర్ జూలై 29 (నినాదం న్యూస్ )**
కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో అటవీ డివిజన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ అధికారులు ర్యాలీ నిర్వహించారు .ఈ ర్యాలీ డివిజన్ కార్యాలయం నుంచి ప్రారంభమై ప్రధాన వీధులుగా సాగింది ఈ ర్యాలీలో అటవీ అధికారులు పాల్గొన్నారు. ఈ రోజున అంతర్జాతీయ పులుల దినోత్సవం పురస్కరించుకొని కాగజ్ నగర్ పట్టణంలో అటవీశాఖ ద్వారా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం అనంతరం అంకుషాపూర్ , నంది కూడా నంది కూడా గ్రామాలలో కళా జాతర బృందాల చే ప్రదర్శన ఇప్పించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో కాగజ్నగర్ అటవీ మండలాధికారి శ్జి అప్పలకొండ కాగజ్నగర్ అటవీ క్షేత్రాధికారి కే రమాదేవి గారు మరియు మిగతా ఎఫ్ ఆర్ వో లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తాజుద్దీన్ బాబా ఊరేగింపు

**కాగజ్ నగర్ జులై 29 (నినాదం న్యూస్ )**
కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో సోమవారం ఘనంగా తాజుద్దీన్ బాబా ఊరేగింపు నిర్వహించారు. జడ్పీ మాజీ చైర్మన్ కోనేరు కృష్ణారావు హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఊరేగింపు పట్టణంలోని వీధుల గుండా సాగింది.



# ఫలహార బండి ఊరేగింపు లో శేఖర్ యాదవ్, రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, జూలై 29 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం న్యూ లాల్ బహదూర్ నగర్ పరిధిలో అమ్మవారి పలారం బండి ఊరేగింపు కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షులు సతీష్, సాయినాథ్ నేత, న్యూ లాల్ బహదూర్ నగర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నేతన్నలపై, బతుకమ్మ చీరలపై సీఎం వ్యాఖ్యలు భాదించాయి

**- ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, జూలై 29 (నినాదం న్యూస్)**
అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా వెనుకబడిన తరగతుల అభివృద్ధికై ప్రభుత్వం చేపట్టవలసిన చర్యలపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. కెసిఆర్ ప్రభుత్వము మహిళల కోసం ప్రవేశపెట్టిన బతుకమ్మ చీరలు, వాటిని తయారు చేసే నేతన్నలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఎంతగానో బాధించాయని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న గౌడన్నలకు వైన్ షాపుల కేటాయింపులో 15% రిజర్వేషన్ ఉందని, దీనికి మరొక 15% రిజర్వేషన్ కేటాయిస్తే కులవృత్తులపై ఆధారపడ్డ వారికి ఎంతో ఊరటగా ఉంటుందన్నారు. జీవో ఎంఎస్ నెంబర్ 15/2019 ప్రకారం ముదిరాజ్ కులస్థలను బిసి-డి నుంచి బీసీ-ఏ లోకి మార్చాలనీ కోరారు. బీసీల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన బడ్జెట్లో లక్ష కోట్లు కేటాయిస్తామనడంపై ఎటువంటి మార్గదర్శకాలు లేవు. మీరు బీసీల అభ్యున్నతికి ఏ విధంగా చర్యలు చేపడుతున్నారో తెలపాలి. కులవృత్తుల వారి ఆత్మగౌరవానికి అద్దం పట్టే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఆత్మగౌరవ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలనీ ఎమ్మెల్యే సభ దృష్టికి తెచ్చారు.

# మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి

**కాప్ర/జవహర్ న గర్ జులై 29(నినాదం న్యూస్)**
బోనాల పండుగ సందర్భంగా మల్కాజిగిరి లోని మహంకాళి దేవాలయం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అమ్మ వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈస్ట్ ఆనంద్ బాగ్ లోని వెంకటేశ్వర నగర్ లోని నాగ దేవత దేవాలయం లో మైనంపల్లి హనుమంతరావు కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ తో కలిసి అమ్మ వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు జి ఎన్ వి సతీష్ కుమార్, వెంకటేష్ యాదవ్, బికె శ్రీనివాస్, పి వినోద్ యాదవ్, పిట్ల నాగరాజు, అశోక్ ముదిరాజ్, సంతోష్ రాందాస్, బాబు, శ్రీను, సత్యనారాయణ, దేవాలయాల కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

